క్లుప్తంగా

'లారీ' సంఘం ఎన్నికల్లో అభ్యర్థులు వీరే..

ఖమ్మంగాంధీచౌక్: ఖమ్మం పట్టణ లారీ యజమానుల సంక్షేమ సంఘం ఎన్నికల ప్రక్రియలో భాగంగా సోమవారం నామినేషన్ల ఉపసంహరణ పూర్తయ్యింది. ఈ మేరకు పోటీలో మిగిలిన అభ్యర్థుల జాబితాను ఎన్నికల అధికారి కొత్తా వెంకటేశ్వరరావు ప్రకటించారు. అన్ని పదవులకు అభ్యర్థులు పోటీ పడుతుండగా, సహాయ కార్యదర్శి పదవికి మాత్రం ఎస్‌కె.రంజాన్ ఒక్కరే ఉండటంతో ఏకగ్రీవమైంది. ఇక అధ్యక్ష పదవికి డి.భద్రం, సముద్రాల శ్రీనివాసరావు, ఉపాధ్యక్ష పదవికి మండా రఘురాం ప్రసాద్, సూదగాని ఉపేందర్, ప్రధాన కార్యదర్శి పదవికి బోజడ్ల పూర్ణచందర్ రావు, బోయపాటి శ్రీనివాసరావు, కోశాధికారి పదవికి ఆవుల ఉమామహేశ్వరరావు, నరాల అశోక్‌కుమార్ బరిలో ఉన్నట్లు వెల్లడించారు. అలాగే, పది కార్యవర్గ సభ్యుల పదవులకు 13 మంది పోటీ పడుతుండగా, ఈనెల 16న పోలింగ్ నిర్వహించి అదే రోజు సాయంత్రం ఫలితాలను వెల్లడించనున్నారు.

నేత్రదానం

ఖమ్మం వైద్యవిభాగం: జిల్లాలో వివిధ ప్రాంతాలకు చెందిన ఉప్పుగుండ్ల బసవపున్నమ్మ, గుంజి శేషు, బొర్ల సాయిప్రసాద్, బండి రుక్మిణి, సంగెపు సీతారాములు, కాకటి ధనమ్మ, పాటిబండ్ల అనంత రాములు, చిదిరాల శ్రీను మృతి చెందగా వారి నేత్రాలను కుటుంబ సభ్యులు దానం చేశారు. సేకరించిన నేత్రాలను సోమవారం హైదరాబాద్ ఎల్.వి ప్రసాద్, అపోలో, అగర్వాల్ ఐబ్యాంక్‌లకు పంపినట్లు ఖమ్మం నేత్రనిధి కార్యదర్శి ఆర్. అనంత పద్మనాభం ఒక ప్రకటనలో తెలిపారు.

ఆర్థికసాయం

రఘునాథపాలెం: మండలంలోని చెర్వుకొమ్ము తండాకు చెందిన మాలోతు గుమిలి ఇటీవల మృతి చెందగా బాధిత కుటుంబ సభ్యులను బీఆర్ఎస్ నాయకులు సోమవారం పరామర్శించి పువ్వాడ ఫౌండేషన్ తరపున ఆర్థిక సాయం అందజేశారు. సర్పంచ్ మంగమ్మ, ఉప సర్పంచ్ శంకర్, నాయకులు కుర్రా భాస్కర్‌రావు, దేవేందర్, రవికిరణ్ పాల్గొన్నారు.

తిరుమలాయపాలెం: మండలంలోని ఆయా గ్రామాల్లో ఇటీవల మృతిచెందిన వారి కుటుంబాలకు ఎమ్మెల్యే కందాళ ఉపేందర్‌రెడ్డి సతీమణి విజయమ్మ సోమవారం ఆర్థిక సాయం అందజేశారు.ఆయా గ్రామాల పరిధిలోని 30 మందికి ఒక్కొక్కరికి రూ.10వేల చొప్పున సాయం అందజేశారు.

పరామర్శ

రఘునాథపాలెం: మండలంలోని కామంచికల్‌కు చెందిన స్వాతంత్ర సమరయోధురాలు నువ్వుల లక్ష్మీకాంతమ్మ ఇటీవల మృతి చెందారు. ఈ మేరకు సోమవారం సీపీఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు తదితరులు ఆమె చిత్రపటం వద్ద నివాళులర్పించి కుటుంబీకులను పరామర్శించారు. సీపీఎం మండల కార్యదర్శి ఎస్.నవీన్‌రెడ్డి, యర్రా శ్రీనివాస్, మెరుగు సత్యనారాయణ, ప్రతాపనేని వెంకటేశ్వర్లు, అనంతనేని వీరయ్య, చెరుకూరి మురళీకృష్ణ, కృష్ణయ్య, గండు లక్ష్మీనారాయణ, చెరుకూరి వెంకటనరసయ్య పాల్గొన్నారు.

రేపు అవగాహన సదస్సు

ఖమ్మం సహకారనగర్: గురుకుల ఉపాధ్యాయ ఉద్యోగాలకు సిద్ధమవుతున్న అభ్యర్థుల కోసం నగరంలోని క్రైట్స్ అకాడమీలో బుధవారం ఉచిత అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు డైరెక్టర్ తిరుపతి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. అభ్యర్థులకు ఉపయోగపడేలా డెమో ఉంటుందని, గతంలో తమ అభ్యర్థులు రాష్ట్ర, జిల్లా స్థాయిలో మంచి ర్యాంక్‌లు సాధించారని పేర్కొన్నారు. గురుకుల టీచర్స్ ఉద్యోగాలు సాధించేలా సిద్ధం కావాల్సిన తీరుపై అవగాహన కల్పిస్తామని తెలిపారు.

పేదలందరికీ ఇళ్లు ఇస్తాం..

తిరుమలాయపాలెం: కాంగ్రెస్ అధికారంలోకి వస్తే అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామని టీపీసీసీ సభ్యులు రాయల నాగేశ్వరరావు అన్నారు. సోమవారం మండలంలోని పడమటితండాలో నిర్వహించిన హాథ్‌సే హాథ్ జోడో యాత్రలో పాల్గొని మాట్లాడారు. బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలపై గిరిజనులు అప్రమత్తంగా ఉండాలన్నారు. నాయకులు రాజశేఖర్, ఎంపీటీసీ పాప్యానాయక్, మోహన్, నాగుల్ మీరా, అశోక్, వినోద్, శ్రీకాంత్, పాల్గొన్నారు.

ట్రైకార్ చైర్మన్ జన్మదిన వేడుకలు

ఖమ్మంరూరల్: మండలంలోని పెదతండాలో గల వంశీకృష్ణ ఫంక్షన్‌హాల్లో సోమవారం ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు, ట్రైకార్ చైర్మన్ ఇస్లావత్ రామచంద్రునాయక్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కేక్ కట్ చేశారు. సంఘం జిల్లా అధ్యక్షుడు ధరావత్ రాంమూర్తినాయక్ మాట్లాడుతూ ఈనెల16న జరిగే సంఘం సమావేశాన్ని జయప్రదం చేయాలన్నారు. బాణోత్ బక్కీనాయక్, బి.అరుణ, బి.కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

గ్రీవెన్స్‌కు 50 ఫిర్యాదులు

ఖమ్మంమయూరిసెంటర్: ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్‌లో సోమవారం నిర్వహించిన గ్రీవెన్స్‌కు 50 ఫిర్యాదులు వచ్చాయి. ఫిర్యాదులను పరిశీలించి పరిష్కరించాలని కేఎంసీ కమిషనర్ ఆదర్శ్ సురభి అధికారులను ఆదేశించారు.

బదలాయింపు గందరగోళం

- రెవెన్యూ గ్రామాల రికార్డులు గత నెల 20వ తేదీన అప్పగింత
- అయినా ఆన్‌లైన్‌లో మారని వివరాలు
- రూరల్, రఘునాథపాలెం మండలాల్లో గ్రామాల మార్పుపై అస్పష్టత



కామంచికల్ గ్రామపంచాయతీ కార్యాలయం

రఘునాథపాలెం: కొత్త జిల్లాలు, కొత్త మండలాలు ఏర్పాటు సమయాన జిల్లాలో రఘునాథపాలెం మండలాన్ని కూడా ఏర్పాటుచేశారు. ఆ సమయాన ఖమ్మం రూరల్ మండలంలోని కామంచికల్, దారేడు రెవెన్యూ గ్రామాలతో పాటు పడమటి తండా జీపీని రఘునాథపాలెంలో కలిపారు. అయితే, ఇటీవల పరిణామాల నేపథ్యాన మళ్లీ రెండు గ్రామాలు, ఒక జీపీని ఖమ్మం రూరల్ మండలంలోకి బదలాయించారు. స్థానిక సంస్థల పాలకవర్గం పదవీకాలం ముగిసే మూడు గ్రామ పంచాయతీలు రఘునాథపాలెంలోనే కొనసాగిస్తూ, మిగిలిన పరిపాలనను మాత్రం ఖమ్మం రూరల్ మండలంలోకి మార్చారు. దీంతో గత నెల 20న రెవెన్యూ రికార్డులను ఖమ్మం రూరల్ అధికారులకు అప్పగించేశారు. ఇంత వరకు బాగానే ఉన్నా ప్రస్తుతం ఆ మూడు గ్రామాల రెవెన్యూ పాలన గందరగోళంగా ఉందని స్థానికులు ఆవేదన చెందుతున్నారు. రికార్డులు అప్పగించినా ఆన్‌లైన్‌లో మార్పు జరగకపోవడంతో మీ సేవ పనులు, వ్యవసాయ భూములు రిజిస్ట్రేషన్ల ఎటు వెళ్లాలో తెలియక ప్రజలు సందిగ్ధంలో పడిపోయారు. ఈ విషయాన్ని అధికారులు, ప్రజాప్రతినిధులు కూడా తేల్చలేకపోతుండడం గమనార్హం. ఆన్‌లైన్ బదలాయింపులు కాకపోవడంతో ప్రస్తుతం రఘునాథపాలెం రెవెన్యూ సైట్‌లోనే ఒకటి ఆరా పనులు వస్తే చేస్తున్నట్లు అధికారులు చెబుతున్నారు.

పీఎస్ పరిధిలో మార్పు లేదు

రెవెన్యూ వ్యవస్థతో పాటు పోలీసు కార్యకలాపాలను కూడా మూడు గ్రామాలకు సంబంధించి ఖమ్మం రూరల్ మండలానికి మార్చాల్సి ఉంది. కానీ ఆదేశాలు ఏమీ తమకు ఉన్నతాధికారులకు రాలేదని పోలీసులు చెబుతున్నారు. దీంతో ఆయా గ్రామాల పరిధిలోని పోలీసు కేసులు ఇంకా రఘునాథపాలెం స్టేషన్ పరిధిలోనే కొనసాగుతున్నాయి.

పరిషత్ పాలన ఇక్కడే..

మండల పరిషత్ పరిపాలన మరో ఏడాదిపైగానే రఘునాథపాలెంలోనే కొనసాగనుంది. కామంచికల్, దారేడు, పడమటి తండా జీపీ పరిధిలో ఒక ఎంపీటీసీ, ముగ్గురు సర్పంచ్‌లు ఉండగా.. వీరు రఘునాథపాలెం మండల పరిషత్ పరిధిలోనే పదవీకాలం ముగిసే వరకు ఉంటారు. ఇప్పటికే ఎమ్మెల్యేగా పాలేరు నియోజకవర్గం పరిధిలో, స్థానిక సంస్థల పరంగా ఖమ్మం నియోజకవర్గంలో కొనసాగుతుండగా.. ఇప్పుడు రెవెన్యూ బదలాయింపు జరగగా ఖమ్మం రూరల్ మండలంలో పాలన, పోలీసుస్టేషన్ పరిధి రఘునాథపాలెంలో కొనసాగుతుండడం గమనార్హం. రెవెన్యూ, పోలీసు పరంగా సమన్వయంతో అనేక సమస్యలు పరిష్కారం చేయాల్సి ఉంటుంది. కానీ స్పష్టత లేకపోవడంతో ప్రజలు ఇబ్బంది పడే అవకాశమున్నందున ఉన్నతాధికారులు స్పందించాలనే వినతులు వస్తున్నాయి.

గందరగోళంగానే ఉంది



మా గ్రామాలను ఖమ్మం రూరల్ మండలంలోని బదలాయింపు చేయడంతో ఆనందపడ్డాం. ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి చొరవతో పూర్వ మండలంలోకి వచ్చేసినా పాలన రఘునాథపాలెంలోనే కొనసాగుతోంది. రెవెన్యూ, పోలీసు శాఖల కార్యకలాపాలన్నీ బదలాయించేలా చర్యలు తీసుకోవాలి.

– మేదరమేట్ల వెంకటరమణ, సర్పంచ్, కామంచికల్

మాకు ఆదేశాలు రాలేదు..



మూడు గ్రామపంచాయతీలను ఖమ్మం రూరల్ మండల పరిధిలోకి మార్చినట్లు.. పోలీసు కార్యాకలాపాలను బదలాయించినట్లుగా మా ఉన్నతాధికారుల నుండి ఇంకా ఎలాంటి ఆదేశాలు అందలేదు. ప్రస్తుతానికైతే మూడు గ్రామాల కేసులు రఘునాథపాలెం స్టేషన్ పరిధిలోనే కొనసాగుతున్నాయి.

– ఎం.రవి, రఘునాథపాలెం, ఎస్సై

రికార్డులు అప్పగించాం



ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఖమ్మం రూరల్ నుండి విలీనమైన రెండు రెవెన్యూ గ్రామాల రికార్డులను మళ్లీ బదలాయించాం. అయితే, ఆన్‌లైన్‌లో సాఫ్ట్‌వేర్‌లో మార్పు జరగలేదు. దీంతో ఆన్‌లైన్‌లో ఏమైనా దరఖాస్తులు వస్తే ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా మేమే పరిష్కరిస్తున్నాం.

– జి.నర్సింహారావు, తహసీల్దార్, రఘునాథపాలెం

నగరంలో ఎంపీ నామా పర్యటన



హర్షవర్ధన్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఎంపీ నామా

ఖమ్మంమయూరిసెంటర్: బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నేత, ఖమ్మం ఎంపీ నామ నాగేశ్వరరావు సోమవారం ఖమ్మం నగరంలో పర్యటించారు. ఇటీవల ఆస్ట్రేలియాలో మృతి చెందిన యేపూరి హర్షవర్ధన్ కుటుంబాన్ని శ్రీనివాసనగర్‌లో పరామర్శించారు. అలాగే, శ్రీనివాస నగర్, వీడీవోస్ కాలనీల్లో పలువురి కుటుంబాలను పరామర్శించి మాట్లాడారు. రైతుబంధు జిల్లా కన్వీనర్ నల్లమల వెంకటేశ్వరరావు, నాయకులు మిక్కిలినేని నరేంద్ర, చిత్తారు సింహాద్రి యాదవ్, ఉప్పునూతల నాగేశ్వరరావు, మోరంపూడి ప్రసాద్, రావూరి కరుణ, సైదుబాబు, మందడపు రామకృష్ణ, వీరభద్రం, రంగారావు, రమేశ్ గౌడ్, చిన్న కొండలు, పొల్వంచ రాజేష్, చీకటి రాంబాబు, భార్గవ్ తదితరులు పాల్గొన్నారు.

మార్కెట్ ధర ప్రకారం పరిహారం చెల్లించాలి



ఖమ్మంరూరల్: వినతిపత్రం ఇస్తున్న రైతులు

ఖమ్మంరూరల్: కోదాడ నుంచి కురవి వరకు నిర్మించనున్న జాతీయ రహదారి కోసం భూములు కోల్పోతున్న రైతులకు మార్కెట్ ధర ప్రకారం పరిహారం చెల్లించాలని పలువురు కోరారు. ఈ మేరకు కలెక్టరేట్‌లో సోమవారం జరిగిన గ్రీవెన్స్‌లో మండలంలోని ఆరేకోడు, పొన్నేకల్, ఎం.వెంకటాయపాలెం, కాచిరాజుగూడెం, ఆరెంపుల, వాల్యాతండా గ్రామాల రైతులు కలెక్టర్ గౌతమ్‌కు వినతిపత్రం అందజేశారు. ఖమ్మంకు పది కి.మీ. దూరంలోనే ఉన్న తమ గ్రామాల్లో భూముల ఎకరం ధర రూ.2కోట్ల మేర ఉన్నందున, ప్రభుత్వం మార్కెట్ ధర ప్రకారమే పరిహారం చెల్లించాలని, భూముల్లోని బావులు, బోర్లు, చెట్లను కూడా పరిగణనలోకి తీసుకోవాలని విన్నవించారు.

పిండిప్రోలుకు ఉత్తమ జీపీ అవార్డు



అవార్డు అందజేస్తున్న ఎంపీడీఓ

తిరుమలాయపాలెం: జాతీయ పురస్కారాల్లో భాగంగా ప్రకటించిన అవార్డులలో పిండిప్రోలు పంచాయతీకి సోమవారం ఉత్తమ అవార్డు ప్రకటించారు. ఈ మేరకు మండల పరిషత్ కార్యాలయంలో సర్పంచ్ నామా ప్రసాద్, పంచాయతీ కార్యదర్శి బాలాజీకి ఎంపీడీఓ జయరాం, ఈఓఆర్డీ రాజశ్వరి అవార్డులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ తిగుళ్ల శ్రీనివాస్ పాల్గొన్నారు.

జేపీఎస్‌లను రెగ్యులర్ చేయాలి

ఖమ్మం సహకారనగర్: జూనియర్ పంచాయతీ కార్యదర్శుల(జేపీఎస్)నియామక గడువు రేపటితో ముగుస్తున్నందున వారిని రెగ్యులర్ చేయాలని టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షుడు అఫ్జల్‌హసన్ కోరారు. సోమవారం హైదరాబాద్‌లో సంఘం రాష్ట్ర కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పెండింగ్‌లో ఉన్న పలు డీఏ, ఐఆర్ తదితర సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు రాజేందర్, రాయకంటి ప్రతాప్, ఆర్గనైజింగ్ కార్యదర్శి నందగిరి శ్రీను , జిల్లా కార్యదర్శి ఆర్‌వీఎస్ సాగర్ తదితరులు పాల్గొన్నారు.

కాంట్రాక్ట్ కార్మికులను పర్మినెంట్ చేయాలి

ఖమ్మంమయూరిసెంటర్: పారిశుద్ధ్యం కార్మికులకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, కాంట్రాక్ట్ కార్మికులను పర్మినెంట్ చేయాలని ఐఎఫ్‌టీయూ నగర అధ్యక్షుడు కంకణాల శ్రీనివాస్ డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక రామనర్సయ్య విజ్ఞాన కేంద్రంలో తెలంగాణ ప్రగతిశీల మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నగర సమావేశం జెట్టి గురవయ్య అధ్యక్షతన నిర్వహించగా జిల్లా ప్రధాన కార్యదర్శి జి రామయ్య, నాయకులు కిన్నెర నారాయణ, పుల్లయ్య, కాంతయ్య, రెడ్డి, వెంకట్, నారాయణ, పార్థు, వీరబాబు పాల్గొన్నారు.

సాహితీ బ్రహ్మోత్సవాల్లో ప్రతిభ

నేలకొండపల్లి: అంతర్జాతీయ సాహిత్య, సాంస్కృతిక, సామాజిక సేవా సంస్థ శ్రీశ్రీ కళావేదిక ఆధ్వర్యంలో జరిగిన ప్రపంచ తెలుగు సాహితీ బ్రహ్మోత్సవాల్లో మండలంలోని సుర్దేపల్లికి చెందిన రచయిత దూత రామకోటేశ్వరరావు ప్రతిభ చూపారు. ఏపీలోని తిరుపతి జిల్లా మహతి ఆడిటోరియంలో ఈ నెల 9, 10 తేదీల్లో నిర్వహించిన బ్రహ్మోత్సవాల్లో రామకోటేశ్వరరావు కవితా గానంను ప్రదర్శించి ప్రతిభ చాటారు. ఈ మేరకు ఆయన్ను సన్మానించారు.

సీపీఆర్‌పై శిక్షణ

తిరుమలాయపాలెం: సీపీఆర్‌తో ప్రాణాపాయం నుంచి కాపాడేందుకు తీసుకోవాల్సిన చర్యలపై సోమవారం తిరుమలాయపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ చందన శిక్షణ ఇచ్చారు. ఇటీవల కాలంలో సీపీఆర్ మంచి ఫలితాలు ఇస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు, హెల్త్ సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.



శిక్షణకు హాజరైన వైద్య సిబ్బంది

నియామకాల్లో విద్యార్థినుల ప్రతిభ



విద్యార్థినులతో అధ్యాపకులు

ఖమ్మంరూరల్: బెంగూళూరులో నిర్వహించిన వర్చువల్ ఉద్యోగ నియామకాల్లో మండలంలోని పెదతండాలో గల ప్రియదర్శిని ఇంజనీరింగ్ మహిళా కళాశాలకు చెందిన 48 మంది విద్యార్థినులు ఉత్తమ ప్రతిభ కనబర్చినట్లు చైర్మన్ కె.నవీన్‌బాబు సోమవారం తెలిపారు. ఈ మేరకు ప్రతిభ కనబర్చిన విద్యార్థినులను యాజమాన్యం అభినందించింది.

న్యాయవాద సొసైటీ కార్యవర్గం ఎన్నిక



న్యాయవాద సొసైటీ కార్యవర్గం

ఖమ్మంలీగల్: న్యాయవాద సొసైటీ ఎన్నికలు సోమవారం ముగిశాయి. ఖమ్మం బార్ అసోసియేషన హాల్‌లో జరిగిన ఎన్నికల్లో నాలుగు డైరెక్టర్ స్థానాలకు గాను ఐదుగురు పోటీ పడగా యాస క్రాంతి, మహమ్మద్ రఫీ, బెండడి కుమార్, పిడతల రామ్మూర్తి గెలుపొందారు. ఈమేరకు ఎన్నికల అధికారి రమేష్ వెల్లడించారు. అనంతరం న్యాయవాద సొసైటీ కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా కాసర రాజశేఖర్‌రెడ్డి, ఉపాధ్యక్షుడిగా జయంతి హేమంత్‌కుమార్, ప్రధాన కార్యదర్శిగా తెల్లాకుల రమేష్ బాబు, సంయుక్త కార్యదర్శిగా కరాటే రాము, కోశాధికారిగా మల్లికార్జున్ రావును ఎన్నికయ్యారు.

లంబాడీల ఐక్యవేదిక కన్వీనర్‌గా దేవేందర్

తిరుమలాయపాలెం: లంబాడీల ఐక్యవేదిక మండల కన్వీనర్‌గా మండలంలోని బచ్చోడు తండాకు చెందిన భూక్యా దేవేందర్‌నాయక్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ మేరకు సోమవారం రాష్ట్ర అధ్యక్షుడు రాజ్ కుమార్ జాదవ్ ఆదేశాల మేరకు రాష్ట్ర సమన్వయకర్త రమేష్‌నాయక్ జిల్లా సమన్వయకర్త మంగీలాల్‌లు నియామక పత్రం అందజేశారు.

నేడు పూలే జయంతి

ఖమ్మంమయూరిసెంటర్: మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను మంగళవారం నిర్వహిస్తున్నట్లు డీబీసీడీడీ జి.జ్యోతి ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 9 గంటలకు శ్రీశ్రీ సర్కిల్‌లోని జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించాక జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో సమావేశం ఏర్పాటుచేసినట్లు పేర్కొన్నారు. ఈ వేడుకలకు హాజరుకావాలని కోరారు.

విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలి



బోర్డును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ఉపేందర్‌రెడ్డి

కూసుమంచి: విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలని, ఇందుకోసం శ్రమించాలని ఎమ్మెల్యే కందాల ఉపేందర్‌రెడ్డి అన్నారు. కూసుమంచిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శ్రీ ఇన్ఫోటెక్ సొల్యూషన్స్ ఆధ్వర్యంలో చేతన ఫౌండేషన్ సహకారంతో ఏర్పాటు చేసిన ఇంట్రాక్టివ్ డిజిటల్ బోర్డును ఆయన ప్రారంభించారు. సాంకేతికతతో విద్యార్థులకు విద్యను అందించటంతో వారు మరింత రాణిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బాణోత్ శ్రీనివాస్ నాయక్, సర్పంచ్ చెన్నా మోహన్, డీసీసీబీ డైరెక్టర్ ఇంటూరి శేఖర్, ఆత్మా కమిటీ చైర్మన్ రామసహాయం బాలకృష్ణారెడ్డి, చేతన ఫౌండేషన్ అధ్యక్షుడు వెనిగళ్ల అనిల్‌కుమార్, ప్రతినిధులు సురేష్‌కుమార్, కృష్ణారావు, రషీద్ శ్రీనివాసాచారి, ఎస్ఎంసీ చైర్మన్ మైమూనా, హెచ్ఎం రేల విక్రం రెడ్డి తదితరులు

పరామర్శ...

నేలకొండపల్లి: మండలంలోని మోటాపురంలో అనారోగ్యంతో బాధపడుతున్న బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు పుల్లయ్యను ఎమ్మెల్యే ఉపేందర్‌రెడ్డి పరామర్శించారు.

మహిళలు స్వయం ఉపాధిలో రాణించాలి



మాట్లాడుతున్న మేయర్ పునుకొల్లు నీరజ

ఖమ్మంమయూరిసెంటర్: తెలిసిన వృత్తినే వ్యాపారంగా మలుచుకొని మహిళలు స్వయం ఉపాధి పొందాలని కేఎంసీ మేయర్ పునుకొల్లు నీరజ అన్నారు. సోమవారం షీరో హోమ్ ఫుడ్ ఆధ్వర్యంలో వంటలు తయారు చేయడంపై మెప్మా పరిధిలోని మహిళా సంఘాల సభ్యులకు స్థానిక గిరిజన భవనంలో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ... నిత్యం వంటగదిలోనే ఏదో పని చేస్తూ గడిపే మహిళలు తమకు తెలిసిన వంటలతో వ్యాపారం చేయవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమిషనర్ మల్లీశ్వరి, మెప్మా డీఎంసీ ఎస్.సుజాత, సంస్థ బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులు ప్రారంభం..

నగరంలోని 29, 30, 31వ డివిజన్లలో సుడా నిధులు రూ.60 లక్షల వ్యయంతో నిర్మించనున్న సీసీ రోడ్ల పనులను మేయర్ పునుకొల్లు నీరజ, సుడా చైర్మన్ బచ్చు విజయ్‌కుమార్‌లు సోమవారం ప్రారంభించారు. కార్పొరేటర్‌లు ముక్కల కమల, యర్రా గోపి, డీఈలు స్వరూపరాణి, నవ్యజ్యోతి, నాయకులు పత్తిపాక రమేష్, ఎర్ర అప్పారావు, దండగల రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

చిరస్మరణీయుడు రజబ్ అలీ



రఘునాథపాలెం: మాట్లాడుతున్న మౌలానా, పక్కన భాగం హేమంతరావు తదితరులు

రఘునాథపాలెం: తుదిశ్వాస వరకు పేదల అభ్యున్నతికి కృషి చేసిన మహ్మద్ రజబ్ అలీ చిరస్మరణీయుడని సీపీఐ జాతీయ సమితి సభ్యులు భాగం హేమంతరావు అన్నారు. సోమవారం మండలంలోని పాపటపల్లిలో రజబ్ అలీ 27వ వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా మహ్మద్ రజబ్ అలీ, కూరాకుల నర్సయ్యల విగ్రహానికి భాగం హేమంతరావు, సీపీఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్‌తో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. రాష్ట్ర కంట్రోల్ కమీషన్ చైర్మన్ మహ్మద్ మౌలానా, నాయకులు జానిమియా, మల్లేష్, శాకమూరి శ్రీనివాసరావు, అజ్మీర రామ్మూర్తి, ఆత్మకమిటీ మాజీ చైర్మన్ లక్ష్మణ్‌గౌడ్, గోపి, హన్మంతరావు పాల్గొన్నారు.

ఖమ్మంమయూరిసెంటర్: తుదిశ్వాస వరకు ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేసిన నాయకుడు మహ్మద్ రజబ్ అలీ అని సీపీఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ తెలిపారు. పార్టీ స్థానిక కార్యాలయంలో ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. రాష్ట్ర కంట్రోల్ కమిషన్ చైర్మన్ మహ్మద్ మౌలానా, రాష్ట్ర సమితి సభ్యులు జమ్ముల జితేందర్‌రెడ్డి, ఎస్కె జానిమియా, యర్రా బాబు, జిల్లా కార్యవర్గ సభ్యులు శింగు నర్సింహారావు, పోటు కళావతి, మహ్మద్ సలాం, సిహెచ్.సీతామహాలక్ష్మి, తాటి వెంకటేశ్వరరావు, అజ్మీర రామ్మూర్తి, మేకల శ్రీనివాసరావు, రావి శివరామకృష్ణ, జిల్లా నాయకులు తాటి నిర్మల, యానాలి సాంబశివరెడ్డి, సైదా, చానా తదితరులు పాల్గొన్నారు.

బెల్ట్‌షాపులను వెంటనే మూసివేయాలి



వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

నేలకొండపల్లి: నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తున్న మద్యం సిండికేట్ దుకాణాల లైసెన్స్‌లను వెంటనే రద్దు చేయాలని సీపీఐ ఎంఎల్ ప్రజాపంథా పాలేరు డివిజన్ కార్యదర్శి సీవై.పుల్లయ్య డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం ఎక్సైజ్ కార్యాలయంలో ఎస్సైకు వినతిపత్రం అందజేశారు. మద్యం వ్యాపారులు సిండికేట్‌గా మారి ఎమ్మార్పీ కంటే అధికంగా ధరలు విక్రయిస్తున్నారని ఆరోపించారు. గ్రామాల్లో విచ్చలవిడిగా ఉన్న బెల్ట్ షాపులను వెంటనే మూసివేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు రామదాసు, చిర్రా భిక్షం, పగిడికత్తుల నాగేశ్వరరావు పాల్గొన్నారు.

శివాలయంలో మళ్లీ చోరీ

ఖమ్మం అర్బన్: ఇటీవల నగరంలోని ధంసలాపురంలోని పురాతన శివాలయంలో చోరీ జరగగా ఆదివారం రాత్రి మళ్లీ చోరీ చోటు చేసుకుంది. ఆలయ కమిటీ తెలిపిన వివారల ప్రకారం.. ఆలయంలోని గర్భగుడిలోని అమ్మవారి మెడలో ఉన్న నల్లపూసల గొలుసు అపహరణకు గురైందన్నారు. బీరువా, రెండు హుండీలను ధ్వంసం చేసి నాలుగు బంగారు పుస్తెలు, రెండు కిరీటాలు, వెండి చెంబు, శటారీ, నగదు చోరీకి గురయ్యాయన్నారు. పూజారి శంభుప్రసాద్ శర్మ సమాచారం ఇవ్వటంతో ఆలయాన్ని సందర్శించి పూజారి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నట్లు తెలిపారు.

శ్రీధర్‌కు సన్మానం



సన్మానిస్తున్న డీఐఈఓ రవిబాబు తదితరులు

ఖమ్మం సహకారనగర్: పిండిప్రోలు ప్రభుత్వ జూనియర్ అధ్యాపకుడు శ్రీధర్‌కు డాక్టరేట్ వచ్చిన సందర్భంగా జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖాధికారి కె.రవిబాబు సోమవారం సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్పాట్ వాల్యూయేషన్ ఏసీఓ కుతుంబాక శ్రీనివాసరావు, ప్రవీణ్‌కుమార్, అధ్యాపకుల సంఘం అధ్యక్షుడు సతీష్, ఖమ్మం జిల్లా కాంట్రాక్ట్ లెక్చరర్స్ అధ్యక్షులు కొండ వినోద్‌బాబు, నాయకులు మురళీ, జాన్, శ్రీకాంత్, కృష్ణార్జునరావు, మల్లయ్య పాల్గొన్నారు.

రిటైర్డు ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి



మాట్లాడుతున్న పురుషోత్తం

ఖమ్మం మామిళ్లగూడెం: రిటైర్డు ఉద్యోగుల దీర్ఘకాలిక పెండింగ్ సమస్యలు పరిష్కరించాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డు ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పురుషోత్తం, కార్యదర్శి శరత్ బాబు డిమాండ్ చేశారు. రిటైర్డు ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి సోమవారం నూతన కలెక్టరేట్ ఎదుట నిరసన దీక్ష చేపట్టి అనంతరం కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు. జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కల్యాణం కృష్ణయ్య, సుబ్బయ్య , జిల్లా కోశాధికారి డీకే శర్మ, నాయకులు చెంబురెడ్డి, జనార్దన్‌రావు, వేణు, సాంబశివరావు, రఘుపతిరెడ్డి, పూర్ణచంద్రరావు, వీరయ్య, ఖాజామోహినుద్దీన్, రాధాకృష్ణారావు, రమేష్, పాల్గొన్నారు.

ఖమ్మంమయూరిసెంటర్: విశ్రాంత ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని ఆలిండియా ఫెడరేషన్ ఆఫ్ స్టేట్ పెన్షనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం కలెక్టరేట్ వద్ద విశ్రాంత ఉద్యోగులు నిరసన చేపట్టారు. నాలుగేళ్లుగా తమ సమస్యలపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని ఫెడరేషన్ గౌరవాధ్యక్షుడు ఎర్నేని రామారావు అన్నారు.

పోస్టర్ల ఆవిష్కరణ

ఖమ్మం మామిళ్లగూడెం: పల్లె పల్లెకు ఓబీసీ, గడప గడపకు బీజేపీ పోస్టర్లను సోమవారం త్రీటౌన్‌లో ఆవిష్కరించారు. ప్రధాని నరేంద్రమోదీ ప్రజలకు అందజేస్తున్న సంక్షేమ పథకాలు ఇంటింటికి తిరిగి వివరించారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జ్వాలా నర్సింహారావు, జిల్లా ప్రధాన కార్యదర్శి రేఖ వెంకటసత్యనారాయణ యాదవ్, త్రీ టౌన్ అధ్యక్షుడు కొణతం లక్ష్మీనారాయణ గుప్త, శంకర్‌గౌడ్, డోకుపర్తి రవీందర్, సుధాకర్, జంగిల్ రమణ, దాసు తదితరులు పాల్గొన్నారు.



పోస్టర్లు ఆవిష్కరిస్తున్న నాయకులు